జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 100 | బుధవారం 3 సెప్టెంబరు – 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## హైదరాబాద్ గణేష్ నిమజ్జనానికి అమిత్ షా..




హైదరాబాద్, సెప్టెంబర్ 2:(సందేశం టైమ్స్): భాగ్యనగరంలో సెప్టెంబర్ 6న జరిగే గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాబోతున్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు అమిత్ షా హైదరాబాద్ పర్యటనకు వస్తున్నారు. సెప్టెంబర్ 6 ఉదయం 11 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ లో అమిత్ షా దిగనున్నారు. ఉదయం 11.30 గంటల నుంచి 12.30 వరకు %ుజ% కాకతీయలో బీజేపీ ముఖ్యనేతలతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు చార్మినార్ దగ్గర వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.30కి ఎంజే మార్కెట్ దగ్గర నిమజ్జన శోభాయాత్రలో పాల్గొని ఆయన ప్రసంగిస్తారు. చార్మినార్ దగ్గర కూడా అమిత్ షా ప్రసంగించే అవకాశం ఉంది.శోభాయాత్ర జరిగే మార్గాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. అయితే, అమిత్ షా పర్యటన ఖరారు కావడంతో మరిన్ని ఆంక్షలు విధించే అవకాశాలున్నాయి. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



## కవిత సంచలన నిర్ణయం..!

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత మరో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారట. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయకముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు.

## మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది..




ఢిల్లీ: సెప్టెంబరు 2 (సందేశం టైమ్స్): మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ఎంపీ డీకే అరుణ సెటైర్లు

మహబూబ్ నగర్, సెప్టెంబరు 2 (సందేశం టైమ్స్): కాళేశ్వరం అవినీతిని బయటకు తీయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ బీజేపీ ఎంపీ అరుణ విమర్శించారు. ఆ పార్టీ వ్యవహారం చూస్తుంటే.. అవినీతికి పాల్పడిన వాళ్లను కాపడుతున్నట్లే ఉందన్నారు. మహబూబ్ నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో అరుణ మీడియాతో మాట్లాడారు 'కాళేశ్వరం విషయంలో మేము ముందే సీబీఐ ఎంక్వయిరీ అంటే ఉలకలేదు, పలకలేదు. మీరు వేసిన కమిషన్ నివేదికలో ఏం తెల్చారు..

## కాళేశ్వరం నివేదిక..

## కేసీఆర్, హరీష్ రావుకి బిగ్ రిలీఫ్..



హైదరాబాద్, సెప్టెంబరు 2 (సందేశం టైమ్స్): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్‌రావు పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో (మంగళవారం) విచారణ జరిగింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. %కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## పంపకాల్లో తేడా వచ్చింది అందుకే..: ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

హైదరాబాద్, సెప్టెంబరు 2 (సందేశం టైమ్స్):కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు.ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని



ఆయన అభిప్రాయపడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మచిలీపట్నంలో తెలంగాణ రాష్ట్ర మంత్రికి ఘన స్వాగతం



మచిలీపట్నం అర్బన్ (కృష్ణా) : సెప్టెంబరు 2 (సందేశం టైమ్స్): కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలంలో జరిగే ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం జలవనరులు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం విచ్చేశారు. హెలికాప్టర్లో మచిలీపట్నం నగరంలోని జాతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఓఎస్‌డి.ప్రకాష్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, తహసిల్దార్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపర్తి సుబ్బారావు, స్థానిక నాయకులు బోలెం సాయిబాబు, తదితర అధికారులు, అనధికారులు మర్యాదపూర్వక పుష్పగుచ్ఛాలు, శాలువలతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

# వినాయక నిమజ్జనంపై కలెక్టర్ ఆదేశాలు




సూర్యాపేట: వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాల్లో జరిగే నిమజ్జనంపై ఆర్డీవోల కార్యాచరణ ప్రణాళికలను సమీక్షించారు. నిమజ్జన ఘాట్ల వద్ద బారికేడ్లు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడం, తగినంత లైటింగ్, హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్కులు, అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజిన్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్లు, కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.సూర్యాపేటలో సద్దుల చెరువు, రత్నాపురం, కోదాడలో పెద్ద చెరువు, హుజూర్ నగర్‌లో మఠంపల్లి, చింతలపాలెం, నేరేడుచర్ల, పాలకీడు ఘాట్ల వద్ద నిమజ్జనం జరిగే అవకాశముందని, సెప్టెంబర్ 4, 5, 6 తేదీల్లో విగ్రహాల నిమజ్జనం జరుగుతుందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. స్పష్టమైన తేదీలను సంబంధిత సంఘాల ద్వారా సేకరించి దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.నిమజ్జనం సమయంలో ఎలాంటి అపశృతి చోటుచేసుకోకుండా పోలీసులు, మున్సిపల్, పంచాయతీ రాజ్, విద్యుత్, ఫిషరీస్ తదితర శాఖలు ముందుగానే క్షేత్రస్థాయిలో పర్యటించి రూట్ మ్యాపులు రూపొందించాలని సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ దారి మళ్లింపు పై ప్రజలకు ముందే అవగాహన కల్పించేందుకు ప్రెస్ నోట్ జారీ చేయాలని, బెల్ట్ షాపులు మూసివేసి మద్యం విక్రయాలు నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయంతో పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తారని తెలిపారు. రహదారులపై గుంతలు పూడ్చడం, వినాయక విగ్రహాలను తరలించే వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండేలా చూడడం, గజ ఈతగాళ్లు విధులు పూర్తి అయ్యే వరకు ఘాట్ల వద్ద ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. నిమజ్జనం రోజు డ్రైడే నోటిఫికేషన్ కూడా ఇస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు, వైద్య ఆరోగ్య, మత్స్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వట్ పల్లి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ...



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 02)సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి మండల కేంద్రంలోని మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం వట్ పల్లి మండల అధ్యక్షులు రమేష్ జోషి ఆధ్వర్యంలో లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి , ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మన్నె ఈశ్వరయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన పంటలకు తక్షణమే ఎకరాకు 50,000 చెల్లించాలి

**తక్షణమే అధికారులు పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలి**

**పంట నష్టపోయిన రైతులను పట్టించుకోరా? అధికారులు పర్యటించరా?**

**సిపిఎం అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్**





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2సెప్టెంబర్ వర్షాలకు నష్టపోయిన పంటలాలను సర్వే చేసి తక్షణమే ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించాలని సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి డివిద్య సాగర్ అన్నారు ఈ సందర్భంగా వట్టిపల్లి మండల్ గౌతపురు గ్రామంలో సిపిఎం బృందం పర్యటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌతపూర్ గ్రామంలో 70 ఎకరాల పంట నష్టపోయిందని కౌలుకు పట్టుకొని అప్పులు చేసి రైతులు పంట సాగు చేసినారు చేతికి వస్తుందని ఆశతో ఉన్న రైతులకు అకాల వర్షాల వల్ల కన్నీరు మిగిలింది తక్షణమే పంట నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి అని, పంట నీట మునిగి తీవ్రంగా దెబ్బతిని వారం రోజులైనా నేటికీ అధికారులు పర్యవేక్షించడం లేదని, రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదు అని ఉన్న పంట దెబ్బ తినడంతో రైతులు తీవ్ర నిరాశలో లో ఉన్నారని, కౌలు రైతుల పరిస్థితి అగమే గోచరంగా మారిందని తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిచో రైతంగం పట్ల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా కమిటి సభ్యులు రాములు, మండల నాయకులు నరేందర్ గౌడ్ భీమయ్య, రైతులు,తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ యువజన సంఘం వినాయకున్ని దర్శించుకున్న ఫోరమ్ నాయకులు.



సందేశం టైమ్స్:సంగారెడ్డి టౌన్ప్రతినిధి 2సెప్టెంబర్ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి మున్సిపాలిటీలో ని శాంతి నగర్ లో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవ మండపన్ని దర్శించుకొని, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ అభ్యర్థి ఎం శశికాంత్, ఆదర్శ యువజన సంఘం వ్యవస్థ పాక అధ్యక్షులు బోగా శ్రీనివాస్,జయం యువ సేన నాయకులు కోడిదే మహేష్, తాండ్ర రాజు, డి సుమన్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధివినాయక యూత్ (సరట్ల) ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వెల్లి గ్రామం లో ఈ రోజు శ్రీ సిద్ధివినాయక యూత్ (సరట్ల)అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మంగలి జయమ్మ మరియు మాజీ ఉపసర్పంచ్ మంగలి వీరయ్య కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా మాజీ పట్లోల శివ శరణ్ గ ణపతి పూజ కార్యక్రమం లో పాల్గొని, తీర్థప్రసాదం స్వీకరించి, తదానంతరం పట్లోల శివశరణ్ కు శాలువా తో మాజీ ఉప సర్పంచ్ మంగలి వీరయ్య సన్మానం చేయడం జరిగింది.గణనాధుని సన్నిధిలో అనేకమంది భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆరవ రోజు పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనేకమంది భక్తులు కుల,మత భేదం లేకుండా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కావలసిన అన్నివస్తువులు మంగలి జయమ్మ కుటుంబ సభ్యులు ఇప్పించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ బస్వరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పెద్దగొల్ల సాయిబాబా, జుట్టు చిన్న నర్సింలు, శ్రీ సిద్ధివినాయక యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చి తీర్థ ప్రసాదం స్వీకరించడం జరిగింది

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతప్రభాకర్**

**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 2 సంగారెడ్డి జిల్లా విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపయ్యకు నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ,కంది మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి ,మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ ,నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం ,పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ,కమిటీ సభ్యులు పెంటయ్య, గోపాల్ సంగన్న, రాజు పాండు శేఖర్ కిరణ్ రఘు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## వ్యాపారంలో తనామనా తకరారు

ఆర్థిక పరిస్థితుల్లో తేడాలొస్తే ఆలోచనలు తలకిందులు అవుతాయి. ఆందోళనలు పుడతాయి. కొత్త వాదాలు వస్తాయి. బలబలాల ప్రదర్శనలు మొదలవుతాయి. చరిత్ర అంతా ఇదే జరిగింది. దాన్ని ఈ కోణం నుంచి చూస్తే వైవిధ్యభరిత జీవితం కనపడుతుంది. రాజవంశాలతో విసుగుపుట్టించే చరిత్ర పోయి సాధారణ ప్రజల ప్రయాణంలో వెలుగుచీకట్లు వెల్లడవుతాయి. వివిధవర్గాల సంఘర్షణలు, సమైక్యతలపై సమగ్రచిత్రం అందుతుంది. తెలంగాణలో మార్వాడీల వ్యాపార ఆధిపత్యంపై తలెత్తుతున్న ఆందోళనల నేపథ్యంలో చరిత్రను తడిమితే ఎన్నో ఆసక్తికరమైన అంశాలూ బయటపడతాయి. వ్యాపారాల్లో మార్వాడీల ఆధిపత్యం నిన్నమొన్నటిది కాదు. దీని వెనుక 250 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. నిజానికి మార్వాడీ పేరుతో ఒక కులం లేదు. ఒక తెగ లేదు. రాజస్థాన్‌లోని మార్వార్ ప్రాంతం నుంచి వ్యాపారాల కోసం తరలి వచ్చిన వాళ్లందరినీ మార్వాడీలు అనటం ఒక నానుడిగా మారిపోయింది. మార్వార్ నుంచే గాక రాజస్థాన్‌లోని ఇతర చోట్ల నుంచి వచ్చిన వాళ్లని కూడా అదే పేరుతో పిలవటం మొదలైంది. మార్వాడీలుగా మనందరం పిలిచే వాళ్లందరూ ఎక్కువగా వైశ్యవర్గంలోని వివిధ కులాలకు చెందినవారే. ఆ వర్గంలో 30కి పైగా కులాలు ఉన్నాయి. అందులో ఆరు ప్రధాన కులాలను సూచించే పేర్లు ఏదో విధంగా మనకు నిత్యం తారసపడుతూనే ఉంటాయి. అగర్వాల్, మహేశ్వరి, ఓస్వాల్, పోర్‌వాల్, ఖండేల్‌వాల్, శ్రీమాలి అనే వాటిని ఆ ఆరు కులాలుగా చరిత్రకారులు చెబుతారు. ఈ కులాలకు చెందినవారే ఇప్పటికీ వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. బిర్లా, గోయంకా, సింఘానియా, బజాజ్, ఖేతాన్, మిత్తల్, గోయల్, ముంద్రా, జలాన్, పొద్దార్, ఝున్‌ఝున్‌వాలా, కనోరియా ఇంటిపేర్లున్న వారందరూ అగర్వాల్ కులానికి చెందినవారు. దాల్మియా, కొటారి, తపాడియా, పారీఖ్, బంగూర్, ధూత్, కేడియా, రాటీ, చింట్లాంగియా ఇంటిపేర్లు మహేశ్వరీ కులంలో కనపడతాయి. ఇక కులం పేరు అయిన మహేశ్వరీ చాలా మందికి ఇంటిపేరు గానూ ఉంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో 30కి పైగా వెంచర్లు ఉన్న మహేశ్వరీ గ్రూప్ మార్వాడీలకు చెందిందే. డి%-%మార్ట్ కూడా మహేశ్వరీలకు చెందిన మార్వాడీలదే. లోధా, భన్సాలీ, జవేరీ, భండారీ, కొటారీ, దుగ్గర్, సురానా లాంటి ఇంటిపేర్లు ఓస్వాల్ కులంలో ప్రధానమైనవి. దోషి, పరేఖ్, మెహతా, కాసిల్‌వాల్, బొహ్రా, శాంక్ల అనే ఇంటిపేర్లు పోర్‌వాల్ కులంలో కనపడతాయి. బన్సాల్, సింఘాల్, ఖండేల్‌వాల్, కన్సాల్, శ్రీమాల్ బైడ్, ఘటాడ మొదలైన ఇంటిపేర్లు మిగతా రెండు ప్రధాన కులాల్లో ఉంటాయి. మార్వాడీల్లో 30 నుంచి 35 శాతం వరకూ జైనమతాన్ని, మిగతావారు హిందూ మతాన్ని అనుసరిస్తారు. మార్వార్ ప్రాంతాన్ని అసలు మరుదేశం అని పిలిచేవారు. మరు అంటే ఎడారి ప్రాంతం. థార్ ఎడారిలో భాగంగానే మార్వార్‌ను చూసేవారు. 1948కి ముందు మూడు భాషా ప్రాంతాల్లో విస్తరించిన నిజాం సంస్థానంలోని కులాలు, జాతుల గురించి ఆసక్తికరమైన విషయాలను అందించిన వారిలో సయద్ సిరజ్ ఉల్ హస్సన్‌ను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. 1920 నాటికే నిజాం సంస్థానంలో పాతుకుపోయిన మార్వాడీల గురించి ఆయన చాలా సమాచారాన్ని ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు ఔరంగాబాద్, జాల్నా, పర్భణీ, నాందేడ్, గుల్బర్గా నగరాలతో పాటు వాణిజ్య వ్యవహారాలు సాగే అన్నిచోట్లకు మార్వాడీలు విస్తరించారనీ తెలిపారు. వడ్డీ, ధాన్యం, బట్టల వ్యాపారులుగా, బ్యాంకర్లుగా, మిల్లులు, దుకాణాల యజమానులుగా, డీలర్లుగా స్థిరపడినప్పటికీ జీవిత చరమాంకంలో మార్వార్‌కు వెళ్లేవారూ ఉండేవారు. అగర్వాల్, మహేశ్వరీ, ఓస్వాల్, పోర్‌వాల్ కులాలతో పాటు జైనమతాన్ని అనుసరించే శ్రావక మార్వాడీల ఆచార వ్యవహారాల గురించి కూడా హస్సన్ వివరించారు. మరో నాలుగు మార్వాడీ కులాలు కూడా నిజాం సంస్థానంలో ఆనాడు ఉండేవి. వివాహాల్లో కులపట్టింపులను అందరూ పాటించేవారు. ఒకే కులంలో జైన, హిందూ సంప్రదాయాలను అనుసరించే వారి మధ్య వివాహాలు జరిగేవి. భర్త మతాన్ని బట్టి భార్యల మతం మారిపోయేది. నిజాం పాలన (1724) ఆరంభమైన నాటి నుంచి మార్వాడీల ప్రాబల్యం పెరిగినా అంతకుముందు మొగల్ కాలంలో కూడా కొందరు ఉండేవారు. బుర్హాన్‌పూర్, ఔరంగాబాద్‌ల నుంచి క్రమేపీ నిజాం సంస్థానంలోకి వచ్చి 1800ల నాటికి హైదరాబాద్‌లో పట్టు సంపాదించారు. బేగంబజార్, రికాబ్‌గంజ్, శాలిబండ ప్రాంతాల్లో వ్యాపారాలు చేసేవారు. నవాబులు, జాగీరుదార్ల కుటుంబాలు నగదు అవసరాలకు వీళ్ల మీద ఆధారపడేవి. హోల్‌సేల్ వ్యాపారంలో మార్వాడీలకే గుత్తాధిపత్యం ఉండేది. వస్త్ర, కిరాణా, ఇనుము, హార్డ్‌వేర్, నగల పరిశ్రమల్లోనూ వారిదే పైచేయి. సీతారామ్‌బాగ్ ఆలయాన్ని నిర్మించిన గనేరీవాలా కుటుంబం నిజాంకు బ్యాంకరుగానూ వ్యవహరించేది. కొంచెం అటూఇటుగా 300 ఏళ్ల నుంచి మార్వాడీలు తెలంగాణ ప్రాంతం వ్యాపారాల్లో కీలకపాత్రను పోషిస్తూనే ఉన్నారు. నగర పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామాల్లో కూడా వడ్డీ, ధాన్యం వ్యాపారాల్లో పట్టు సంపాదించారు. పర్భణీ చుట్టుపక్కల రైతులు మార్వాడీల అధిక వడ్డీలకు వ్యతిరేకంగా 1906లో పెద్దఎత్తున ఆందోళన చేశారు. హైదరాబాద్‌కు 1980ల నుంచి ఇతర ప్రాంతాల నుంచి పారిశ్రామికవేత్తలూ, వ్యాపారులూ రావటం ఎక్కువైనా రిటైల్ రంగంలో మార్వాడీల పాత్ర క్షీణించలేదు. 1990ల తర్వాత అదింకా పెరిగింది. హార్డ్‌వేర్, కిరాణ, ఎలక్ట్రికల్, ప్లమింగ్, నగలు, వజ్రాల వ్యాపారంలో మార్వాడీల విస్తరణ ఎక్కువగానే కనపడుతుంది. వీరితో పోటీకి నిలబడలేని పరిస్థితి స్థానిక కిరాణా వ్యాపారులకు వచ్చింది.

# కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ ప్రభుత్వానిది పీసీ ఘోష్ కమిషన్ కాదు....

### రాజకీయ కక్ష సాధింపు కమిషన్.... కెసిఆర్ అంటే నమ్మకం.... కేసీఆర్ అంటే ధర్మం.... కెసిఆర్ అంటే న్యాయం....




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2సెప్టెంబర్ కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజల సంక్షేమం....అలాంటి వ్యక్తి స్థాయిని దిగజార్చేలా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలో భాగమే సీబీఐ విచారణకు ఆదేశం ఇవ్వడానికి నిరసనగా ఈ రోజు అందోల్ నియోజకవర్గం కేంద్రం జోగిపేట పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు తెలంగాణ వరప్రదయని అయినా కాళేశ్వరం ప్రాజెక్టు పైన దుష్ప్రచారం చేసి బి ఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఅర్ గారి పైన బురద జల్లే కుట్రలు రేవంత్ సర్కారు చేయడం సిగ్గు చేటు మేము పూర్తిగా ఖండిస్తున్నాం కెసిఅర్ పైన హరీష్ రావు గారి పైన సీబీఐ విచారణను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాం ఇలాంటి విచారణ లకు కేసులకు భయపడే తత్వం కెసిఅర్ గారిది కాదు కేసీఆర్ ఒక ఫైటర్ ఆయన వెంట యావత్తు తెలంగాణ సమాజం ఉంటుంది కేంద్ర ప్రభుత్వం తో కలసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనికి మాలిన కుట్రలను తిప్పికొడుతాం కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు ఈ నిరసన కార్యక్రమం లో మాజీ ఏ ఎం సి చైర్మన్ డి బి నాగభూషణం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం మాజీ సర్పంచ్ శంకరయ్య బి ఆర్ ఎస్ నాయకులు బిర్ల శంకర్, పుర్ర సంతోష్, రొయ్యల సత్యం,జే. విజయ్ కుమార్, సటికే రాజు, మోగులయ్య, దాసరి దుర్గేశ్, కరుణాకర్, ఇమ్రాన్ ఖాన్, సల్మా ఖాన్, బబ్లూ, నల్లోల్ల రమేష్, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా సిఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేత

సంగారెడ్డి, సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్):సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని మర్వేల్లి గ్రామానికి చెందిన జి పున్నేమ్మ ఈ రోజు మాజీ సర్పంచ్ పట్లోళ్ల శివశరణ్ సిఎం ఆర్ఎఫ్ చెక్కును, విలువైన ఈ చెక్కును అందజేయడంతో అక్కడి ప్రజల్లో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా శివశరణ్ మాట్లాడుతూ, "సిఎం ఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి ఎంతో భరోసానిస్తుంది. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు చికిత్స పొందేందుకు ఈ నిధి సహాయపడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బస్వరాజు,ఆత్మ కమిటీ డైరెక్టర్ పెద్ద గొల్ల సాయిబాబా, మాజీ ఉపసర్పంచ్ మంగలి వీరయ్య, విద్యకమిటి చైర్మన్ జుట్టు చిన్న నర్సిములు, పండు, సంతోష్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్, స్థానిక ప్రజాప్రతినిధులు



తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరువు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నిరసన




సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఈ సందర్భంగా అదర్ష్ రెడ్డి మాట్లాడుతు కళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వరం అని, ఈ ప్రాజెక్టును సిబిఐకి అప్పగించడం కాంగ్రెస్, బిజెపి కుట్రలో ఒక భాగమని ఆయన అన్నారు. కాంగ్రెస్ -బిజెపి కలిసి నాటకాలు ఆడుతున్నారని, తెలంగాణ ప్రజలు ఈ నాటకాలను అర్థం చేసుకున్నారని, బిఆర్ఎస్ పార్టీ ఈ కుట్రలను ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏవైనా పోరాటాలు మరియు త్యాగాలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అతను హామీ ఇచ్చాడు. ఇది పిసి గోష్ కమిషన్ రిపోర్ట్ కాదు ... పిసిసి కమిషన్ రిపోర్ట్అని




కాంగ్రెస్ విమర్శించింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల్ అధ్యక్షుడు అబూ అలీ ఖురేషి మరియు పొప్పాలా బస్కార్,షేక్ ఖుత్బుద్దీన్ మరియు బిఆర్ఎస్ పార్టీ కర్యకార్తలు హాజరయ్యారు.

# మండల స్థాయిలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్.జి.ఎఫ్ పోటీలు ప్రారంభం.-ఎన్.శంకర్,



సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 2 సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను మంగళవారం రోజున స్థానిక సెయింట్ మేరీ పాఠశాలలో ప్రారంభించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. మండల స్థాయిలో జరిగే వాలీబాల్,కబడ్డీ మరియు ఖోఖో పోటీలలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ మొత్తం 22 పాఠశాలలకు సంబంధించి అండర్-14,అండర్-17 బాలురకు మరియు బాలికలకు వేరువేరుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ స్కూల్ లెవెల్ లో స్టూడెంట్స్ కు విద్యతో పాటుగా, ఆటల కూడా చాలా ముఖ్యమైనవని,ఆటలలో గెలుపు లేదా ఓటమి సాధారణం, గెలుపు వల్ల పొంగిపోవద్దని,ఓటమి వల్ల కుంగిపోవద్ద రెండింటినీ సమానంగా తీసుకున్నప్పుడే, స్టూడెంట్స్ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం నిజాముద్దీన్, హెచ్.ఎం రాబర్ట్, వివిధ పాఠశాలల పి.డి మరియు పి.ఈ.టి లు శ్రీనివాస్



గౌడ్,నవీన్ చంద్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్,శ్రీధర్,భాస్కర్,రామకృష్ణ,కాజిమ్, శివప్రసాద్,సంగమేశ్వర్,పల్లవి,సౌజన్య మరియు సిఆర్పి రాజేశ్వర్ లు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ముందు జాగ్రత్తగా సింగీతం గ్రామంలో గడ్డి మందు పిచికారి చేయడం జరిగింది..



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 02)సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం లోని సింగీతం గ్రామంలో ఈ రోజు గడ్డి మందు పిచికారి చేయడం జరింగింది. ఈసందర్భంగా రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నందున ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలయ్య, వీరేశం, మొహమ్మద్, రఫిక్ మియా, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూస పటేల్,పెద్దలు సిద్దారెడ్డి ,శేకర్, రాజు, శివరాజ్ ,శాంతప్ప, నర్సింలు రాహుల్ సోషల్ మీడియా కోర్డినేటర్ మోహన్ మానయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# డిగ్రీ అడ్మిషన్ల కౌన్సెలింగ్ గడువు పెంపు



అమరావతిసెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): డిగ్రీ అడ్మిషన్ల కౌన్సెలింగ్ గడువు పొడిగించినట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. రిజిస్ట్రేషన్ గడువుతో ముగియగా బుధవారం వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంది. 4 వరకు విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక, 5న ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుంది. 8న సీట్లు కేటాయిస్తారు. కాగా, డిగ్రీ కోర్సులకు ఇప్పటి వరకు 1,61,227 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 1,58,566 మంది కౌన్సెలింగ్ ఫీజు చెల్లించారని, 1,38,558 మంది దరఖాస్తులు సమర్పించారని ఉన్నత విద్యామండలి కార్యదర్శి టీవీఎస్ కృష్ణమూర్తి చెప్పారు

# బిహార్‌లో డీలర్లపై లాఠీ-చార్జి దారుణం

అమరావతి,సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): బిహార్ రాష్ట్రంలో తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న డీలర్లపై పోలీసుల లాఠీ చార్జి, వాటర్ కేనన్లు ప్రయోగించడం దారుణమని రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షుడు దివి లీలా మాధవరావు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. డీలర్ల సమస్యలను



పరిష్కరించాల్సిన బాధ్యత అక్కడి ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి దుర్మరణం




తెర్లాంసెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): పెరుమాళిలో ట్రాక్టర్ బోల్తా పడి పోడ్ల రాము(23) దుర్మరణం చెందాడు. చెరువు వద్ద ట్రాక్టర్‌ను శుభ్రం చేస్తుండగా ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళితే.. మధ్యాహ్నం ట్రాక్టర్ ను కడిగేందుకు గ్రామ సమీపంలోని చెరువులో రాము దింపాడు. రాముతో పాటు మరికొంతమంది యువకులు ట్రాక్టర్‌ను కడిగేందుకు సాయం చేశారు. చెరువు గట్టుపైకి ట్రాక్టర్‌ను రాము తీసుకు వస్తుండగా మట్టిలో టైర్లు కూరుకు పోయాయి. ట్రాక్టర్ ఒక్కసారిగా పైకి లేవడంతో రాము పక్కకు గెంతేశాడు. దాంతో ఆ ట్రాక్టర్ రాముపై బోల్తా పడింది. కొనఊపిరితో ఉన్న రామును రా జాంలోని ఓ ఆసుపత్రికి తరలించే సరికి మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

# నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సందేశం టైమ్స్:నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 2 నిజాంపేట్ మండలం జంబికుంత గ్రామంలో రేషన్ షాపులలో నూతన రేషన్ కార్డు ఉచిత బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అని బడుగు బలహీన వర్గాలకు రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది,పల్లెలకు ఇందిరమ్మ గృహాలు,ఉచితంగా 200యూనిట్ కరెంట్ ,అక్క చెల్లమ్మలకు ఉచిత బస్సు సౌకర్యం ,మహిళామణులకు 500 కు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందని తెలిపిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్. రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, %జూఎెం% చేర్మెన్ రమేష్



చౌహన్,మన్నే కృష్ణ,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీలు రాధాకృష్ణ,ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ నాయక్,దారం శంకర్ సెట్ ,మాజీ మున్సిపాలిటీ వైస్ చేర్మెన్. నరసింహారెడ్డి,డీలర్లు అందరు కలిసి శాలువాతో ఎమ్మెల్యే గారినీ సన్మానించరు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండలం నేతలు వార్డు సభ్యులు కార్యకర్తలు అధికారులు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కోళ్లు.. రైతు కంట కన్నీళ్లు



<u>కొత్తవలసలోని ఓ ఫారంలో మృత్యువాత పడిన బ్రాయిలర్ కోళ్లు</u>

<u>%కోళ్లు.. రైతు కంట కన్నీళ్లు</u>

<u>అంతుచిక్కని వ్యాధితో మరణం</u>

<u>కొత్తవలస పౌల్ట్రీ జోన్‌లో లక్షల్లో ప్రాణాలొదిలిన వైనం</u>

<u>నమూనాలను ల్యాబ్‌కు పంపించామన్న అధికారులు</u>

కొత్తవలస,సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): అంతుచిక్కని వ్యాధితో వారం రోజులుగా ఫారాల్లో పెంచుతున్న కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. నిన్నటివరకు బాగానే తిరుగాడిన కోడి ఉన్నట్టుండి నేలవాలిపోతోంది. కొత్తవలస పౌల్ట్రీ జోన్‌లో లక్షల్లో ప్రాణాలొదిలాయి. దీంతో వీటిని పెంచడం ద్వారా ఉపాధి పొందుతున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యాధిని నిర్ధారించేందుకు ఇప్పటికే కొత్తవలస పశు సంవర్ధకశాఖ అధికారులు నమూనాలను విజయవాడ ల్యాబ్‌కు పంపించారు.కొత్తవలస మండలంలోని తుమ్మికాపల్లి గేట్ దాటిన తరువాత వియ్యంపేట నుంచి కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట మండలాలతో పాటు అనకాపల్లి జిల్లా కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కోళ్లఫారాలు కలిపి కొత్తవలస పౌల్ట్రీజోన్‌గా కొనసాగుతోంది. ఈ జోన్‌లో వియ్యంపేట, దేవాడ, రామలింగపురం, చీడివలస, ముసిరాం, కళ్లేపల్లి, రేగ, కుమ్మపల్లి దీక్షతుల అగ్రహారం, కొరువాడ, లంకవానిపాలెం, పింద్రంగి, ఆనందపురం,దేవరాపల్లిపాటు వివిధ గ్రామాల్లో పౌల్ట్రీఫారాలను ఏర్పాటు చేసుకుని బ్రాయిలర్ కోళ్ల పెంపకాన్ని చేపట్టారు. కోళ్లను 45 రోజుల నుంచి 50 రోజుల వరకు పెంచాక ఎగుమతి చేసే సమయంలో ఈ అంతు చిక్కని వ్యాధి సోకి మృత్యువాత పడుతున్నాయి.పౌల్ట్రీలో చదరపు అడుగుకు ఒక కోడి చొప్పున పెంచు తుంటారు. కోళ్ల ఫారాలను నిర్వహిస్తున్న రైతులు స్నేహ, వెంకటేశ్వర, ఎస్ఆర్ వంటి హేచరీస్‌తో ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఈ ఒప్పందం ప్రకారం రైతులకు హేచరీస్ యజమానులు కోడిపిల్లలను(చిక్స్)ను పంపిణీ చేస్తారు. మేతను కూడా హేచరీస్ యజమానులే రైతులకు ఇస్తారు. రైతులు తమ కోళ్ల ఫారాలలో కోడిపిల్లలను 45 రోజుల నుంచి 50 రోజుల వరకు పెంచుతారు. ఫారాలు నిర్వహణ, లేబర్ చార్జీలు, విద్యుత్ వంటివి యజమానులే భరించాల్సి ఉంటుంది. కోళు పెరిగిన తరువాత వీటిని హేచరీస్ సంస్థలకే తిరిగి ఎగుమతి చేస్తారు. ఇందుకు హేచరీస్ యజమానులు కేజీల లెక్కన లెక్క కట్టి డబ్బులను కోళ్ల ఫారాల యజమానుల అకౌంట్‌లలో జమ చేస్తారు. వారం రోజుల కిందట నుంచి కోళ్లు అంతు చిక్కని వ్యాధితో మృత్యువాత పడుతుండడంతో ఇటు కోళ్లను పెంచిన యజమానులు పూర్తిగా నష్టపోగా హేచరీస్ సంస్థల యజమానులు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈ వారం రోజులలో 8 లక్షల వరకు కోళ్లు మృత్యువాత పడినట్టు రైతులు చెబుతున్నారు. ఇప్పటికీ మృతి చెందుతునే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్‌ల నుంచి రుణాలను తీసుకొచ్చి ఫారాలను ఏర్పాటు చేసుకుంటే ఈ అంతు చిక్కని వ్యాధి తమకు నష్టాలను తెచ్చి పెట్టిందంటున్నారు.

# ఎంత కష్టం.. ఎంత కష్టం

<u>నాటుపడవపై మృతదేహం తరలింపు</u>

<u>విలీన మండలాల్లో వరదల కారణంగా పొంగుతున్న సోకిలేరు, చీకటి వాగులు</u>

<u>భద్రాచలం నుంచి భార్య మృతదేహాన్ని తరలించేందుకు భర్త అగచాట్లు</u>

చింతూరు, సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): పదిరోజులుగా విలీన మండలాల్లో వరదల కారణంగా లోతట్టు ప్రాంతవాసులు పడుతున్న కష్టాలకు ఈ ఘటన నిదర్శనం. రోడ్డు మార్గంలో భార్య మృతదేహాన్ని తీసుకువచ్చే వీలు లేక ఓ వ్యక్తి గత్యంతరం లేని పరిస్థితిలో నాటు పడవపై వాగులు దాటి.. ఆ తర్వాత అటవీ మార్గంలో ట్రాక్టర్‌పై ఇంటికి చేర్చుకున్న దయనీయ పరిస్థితి ఇది. అల్లూరి జిల్లా వరరామచంద్రపురం మండలం రామవరానికి చెందిన కుంజా రాములమ్మ(60) కొద్దికాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఆమె పరిస్థితి విషమంగా మారడంతో భర్త బుచ్చిరాజు తెలంగాణ



రాష్ట్రంలోని భద్రాచలం ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఇటీవలి వరదల కారణంగా సోకిలేరు, చీకటివాగులు పొంగుతుండటంతో రాములమ్మ మృతదేహాన్ని భద్రాచలం నుంచి వరరామచంద్రపురం మండలానికి నేరుగా రోడ్డు మార్గంలో తీసుకురావడానికి ఆటంకాలు ఎదురయ్యాయి. దీంతో సోకిలేరు వాగు మీదుగా కొంతదూరం నాటు పడవపై భార్య మృతదేహాన్ని తీసుకువచ్చిన బుచ్చిరాజు అక్కడి నుంచి చింతూరు అటవీమార్గంలో ట్రాక్టర్‌పై ఇంటికి తరలించారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించండి




విజయవాడ (గవర్నర్‌పేట/గాంధీనగర్),సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): సీపీఎస్ ఉద్యోగులకు మేలుచేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఏపీజీఈఎన్ అధ్యక్షుడు, ఐక్యవేదిక చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ కోరారు. పెన్షన్ విద్రోహ దినంగా సీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో ఏపీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లెనిన్ సెంటర్ నుంచి ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు మీదుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు సీపీఎస్ ఉద్యోగులకు మేలుచేసేలా పరిష్కార మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారని, ఏడాదిన్నర గడిచినా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా సీపీఎస్‌పై వెంటనే మంచి పరిష్కారం చూపేలా మ్యాప్ తయారు చేయాలని కోరారు. మరోవైపు.. సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వారంలోగా ఓపీఎసలోకి మారుస్తామని హామీ ఇచ్చి గత ప్రభుత్వం మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా తమ సమస్య పరిష్కరించలేదని విమర్శించారు. ఏపీసీపీఎస్ ఈఏ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నాచౌక్‌లో సోమవారం చేపట్టిన నిరసనలో ఏపీఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

# క్వింటా ఉల్లి రూ.1,200లకు కొనుగోలు

అమరావతిసెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టింది. నాలుగైదు రోజులుగా మార్క్‌ఫెడ్-మార్కెటింగ్‌శాఖ ద్వారా క్వింటా రూ.1,200 మద్దతు ధర చెల్లిస్తూ రైతుల నుంచి కొనుగోలు చేయిస్తోంది. కర్నూలు మార్కెట్ యార్డుకు 1,694 క్వింటాళ్ల ఉల్లి దిగుమతి రాగా, 1,612 క్వింటాళ్లు మార్క్‌ఫెడ్, 82 క్వింటాళ్లు అక్కడి వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటా కనిష్ఠ ధర రూ.1,200 పలకగా, గరిష్ఠ ధర రూ.1,329 పలికింది. రైతు బజార్లకు తరలించి కిలో రూ.14-15 చొప్పున అమ్ముతున్నారు. ఇప్పటికే 95 టన్నుల ఉల్లిని వివిధ జిల్లాల్లోని 75 రైతుబజార్లకు తరలించినట్లు రైతుబజార్ల సీఈవో మాధవీలత చెప్పారు. 5 మొబైల్ వాహనాలను ఏర్పాటు చేసి, వినియోగదారులకు



అందుబాటులోకి తేనున్నట్లు సీఈవో తెలిపారు.

# సవాళ్లకు సై..కొత్త కానిస్టేబుళ్లకు స్మార్ట్ శిక్షణ



## త్వరలో డ్యూటీలోకి వస్తున్న ఆరువేల మంది
## సైబర్ కమాండోలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
## ఏఐపై అవగాహన.. నిపుణులతో క్లాసులు..
## నంబర్ వన్ ట్రైనింగ్
## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో త్వరలో ప్రారంభం

సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్):లాఠీ పట్టుకో.. దొంగలను వెంబడించు.. అనేది పాత ధోరణి. డేటా సేకరించు.. నేరస్తుల ఆట కట్టించు.. అనేది కొత్త మార్గం. ఆధునిక నేరాల కట్టడికి ఆధునిక పోలీసింగ్‌కు పోలీస్ శాఖ సిద్ధమవుతోంది. ఫ్యూడల్ పోలీసింగ్‌కు టాటా చెప్పి హ్యూమన్ టచ్‌తో కూడిన కార్యచరణకు శ్రీకారం చుట్టనున్నట్టు పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్కటంటే ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా భర్తీ కాలేదు ఈ కారణంగా పోలీసు శాఖను మానవ వనరుల కొరత వేధిస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది తర్వాత పోలీసు కానిస్టేబుళ్లుగా 6,024 మంది కొత్తగా ఎంపికయ్యారు. సైబర్ నేరగాళ్లకు చెక్ పెట్టే సైబర్ కమాండోల్లా వీరందరినీ తీర్చిదిద్దబోతున్నారు. ఇటీవలి ఫలితాల్లో ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువకులకు ఈ నెలలో శిక్షణ మొదలు కాబోతోంది. ఇప్పటికే అన్ని జిల్లాల్లోనూ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి అయింది. పొరుగు రాష్ట్రాల్లో విద్యాభ్యాసం చేసిన వారి సర్టిఫికెట్ల పరిశీలనకు ఆయా రాష్ట్రాలకు పంపిన ఏపీ పోలీసు శాఖ, మరో వైపు శిక్షణకు రంగం సిద్ధం చేస్తోంది. విజయనగరం, ఒంగోలు, తిరుపతి, అనంతపురంలోని పోలీసు శిక్షణా కళాశాలలతో(పీటీసీ) పాటు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని డీటీసీల్లో మూడున్నర వేల మంది సివిల్ కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం కాబోతోంది. మరోవైపు 2,500మంది ఏపీఎస్పీ కానిస్టేబుళ్లకు బెటాలియన్లలో ట్రైనింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే ఆరు వేల మందిలో 810మంది బీటెక్, ఎంటెక్, బీసీఏ లాంటి టెక్నికల్ కోర్సులు చేసిన విద్యావంతులున్నారు. ఇంటర్మీడియట్ అర్హత ఉన్న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారిలో అత్యధికంగా డిగ్రీ పట్టభద్రులు 4,051మంది ఉండగా ఎంబీఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎల్ఎల్‌బీ, ఎంఏ లాంటి ఉన్నత విద్య చదివిన వాళ్లు కూడా ఉన్నారు. ఇలాంటి మానవ వనరుల్ని సద్వినియోగం చేసుకోవడంపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఇటీవల ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. సమాజాన్ని భయపెడుతున్న సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలను ఎదుర్కొనేలా పోలీసుల్ని సంసిద్ధం చేయడం ఎలా.? అనే అంశంపై సమీక్షించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అంది పుచ్చుకున్న అధునాతన పద్ధతులు, మన రాష్ట్రంలో అమలు చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులపైనా సమీక్షించారు. దేశంలోనే నెంబర్ వన్ పోలీస్‌గా ఏపీని నిలబెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు. ఇందులో ప్రధానమైన సైబర్ నేరాలు, ఫోరెన్సిక్, క్రిమినాలజీ వంటి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఐజీలు ఆకే రవికృష్ణ(సైబర్), పాలరాజు(ఫోరెన్సిక్), డీఐజీ సత్య యేసుబాబు(ట్రైనింగ్) కసరత్తు చేస్తున్నారు. కానిస్టేబుల్ శిక్షణ నాలుగు పీటీసీలతోపాటు జిల్లా కేంద్రాల్లోని డీటీసీల్లో తొమ్మిది నెలల పాటు జరుగుతుంది. శారీరకంగా, మానసికంగా సిద్ధం చేసి చట్టాల అమలుపై అవగాహన కల్పిస్తారు. క్రమశిక్షణతో పాటు నేర దర్యాప్తులో మెలకువలు, విధి నిర్వహణలో అప్రమత్తత, బాధితులతో ప్రవర్తించే తీరు తదితర అంశాలపై పోలీసు ట్రైనింగ్ కాలేజీల్లోని డీఎస్పీ, సీఐ ర్యాంకు అధికారులు తర్ఫీదు ఇస్తారు. అయితే ఇదంతా మూస పద్ధతి అంటూ పెదవి విరుస్తోన్న వారికి సమాధానంగా అధునాతన పద్ధతుల్లో పోలీసు శిక్షణ ప్రారంభం కాబోతోంది. మంగళగిరిలోని ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలోని టెక్ టవర్‌లో ఒక ప్రత్యేక స్టూడియోను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. అక్కడికి సైబర్ నిపుణులతో పాటు ఫోరెన్సిక్, ఇన్వెస్టిగేషన్, ఆర్థిక మోసాలు, మహిళపై అఘాయిత్యాలు.. తదితర నేరాలపై అవగాహన ఉన్న నిపుణులతో క్లాసులు చెప్పిస్తారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు టెక్ టవర్ స్టూడియో ద్వారా ఆన్‌లైన్ లింక్ పంపి ఉదయం నుంచి సాయంత్రం మధ్యలో ఏ సమయంలో ఏ క్లాసు ఉంటుందో ముందు రోజు షెడ్యూల్ పంపుతారు. ఐపీసీ స్థానంలో వచ్చిన బీఎన్ఎస్.. సీఆర్‌పీసీకి ప్రత్యామ్నాయంగా వచ్చిన బీఎన్ఎస్ఎస్.. ఎవిడెన్స్ యాక్ట్ బదులు తెచ్చిన భారతీయ సాక్ష్య అభియాన్‌ను కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన వాటిపై కూలంకషంగా వివరిస్తారు. ప్రధానంగా పోలీసులకు సవాలు విసురుతున్న సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై ప్రతి పోలీసుకు అవగాహన పెంచడమే లక్ష్యమని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రతి పోలీసుకూ 'ఐ గాట్ కర్మయోగి'అధికారులు, సిబ్బంది తమ పనితీరు మెరుగు పరుచుకోవడానికి కేంద్ర హోంశాఖ 'ఐ గాట్ కర్మయోగి' యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేసే ఉద్యోగులు ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగు పరుచుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. ప్రతి పోలీసు తమ యాండ్రాయిడ్ మొబైల్‌లో దీనిని ఇన్‌స్టాల్ చేసుకునేలా పోలీసు శాఖ ప్రోత్సహిస్తోంది.

# స్వచ్ఛతకు ప్రోత్సాహం



అమరావతి, సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్)::స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా శానిటేషన్, పరిశుభ్రతను నిర్వహించే పలు శాఖలు, సంస్థలు, వ్యక్తులను ప్రోత్సహించి.. 'స్వచ్ఛాంధ్ర అవార్డులు–2025' ప్రదానం చేయాలని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ తరహాలో రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు ఇవ్వాలని భావించింది. స్వచ్ఛాంధ్ర మిషన్‌లో చురుకుగా పనిచేసిన వారిని గుర్తించి ప్రోత్సహించేందుకు, పౌరుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు, పరిశుభ్రతను అలవాటు చేసేందుకు ఈ అవార్డులు ఇవ్వనున్నారు. అక్టోబరు 2న ఈ పురస్కారాలను ప్రదానం చేస్తారు. ఈ అవార్డుల ఎంపిక ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్‌ను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రకటించింది.

# తురకపాలెంలో వైద్యశిబిరాలు



గుంటూరు మెడికల్,సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): ఇటీవల గుంటూరు జిల్లా తురకపాలెంలో ప్రబలిన జ్వరాల కట్టడికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. ఇక్కడ ప్రమాదకర మెలియోయిడోసిస్ జ్వరాలు ప్రబలినట్లు అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో... గ్రామంలో మంగళవారం నుంచి 15 రోజులపాటు వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఫీవర్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధ్యక్షతన సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కే విజయలక్ష్మి, గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వితో పాటు పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు. మంగళవారం నుంచి 15 రోజుల పాటు రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ వైద్య శిబిరాలు అందుబాటులో ఉంటాయి.

# సాగర్‌కు కొనసాగుతున్న నీటి ఉధృతి



విజయపురిసౌత్ :సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్):: నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం సాగర్ 26 గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. 14 గేట్లను 5 అడుగుల వరకు, 12 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 278160 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 311127 క్యూసెక్కులు వస్తుండడంతో సాగర్ నుండి మొత్తం ఔట్ ఫ్లోగా 327953 క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. కుడి కాల్వకు 9500 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 32967, ఎస్ఎల్‌బిసికి 1800, వరద కాల్వకు 300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 586.00 అడుగుల వద్ద ఉంది ఇది 300.3200 టీఎంసీలకు సమానం. సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు పోటెత్తుతోంది. ప్రాజెక్టు 20 గేట్లకు గాను 19 గేట్లను 3.5 మీటర్ల మేర ఎత్తి పులిచింతలకు 3,41,297 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ఎగువన ఉన్న నాగార్జునసాగర్ నుంచి 3,11,211 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

# పథకం ప్రకారమే హత్య



జి.సిగడాంసెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): స్నేహితుడి చేతి లో హత్యాయత్నానికి గురై ఆసుప త్రిలో చికిత్స పొందుతూ మృ తి చెందిన ఘట నలో నిందితుడు దమరసింగు గొల్లబాబు అలియాస్ శంకర్‌ను అరెస్ట్ చేసి పొందూరు కోర్టులో హా జరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించినట్లు జేఆర్‌పురం సీఐ ఎం.అవతా రం తెలిపారు. ఈ మేరకు పొందూరు పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. గత నెల 24న గెడ్డకంచరాం గ్రామ సమీ పంలో అదే గ్రామానికి చెందిన పుక్కళ్ల రాజశేఖర్‌పై స్నేహితుడు గొల్లబాబు పథ కం ప్రకారమే హత్యకు ప్రయత్నించాడన్నారు. వీరిద్దరూ పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడి రాజశేఖర్‌ని చంపాలనే పన్నాగంతో గొల్లబాబు ఆగస్టులో కత్తులను తెప్పించుకుని ఉంచుకున్నాడన్నారు. అదే గ్రామానికి చెందిన పెయింటింగ్ మేస్త్రీ ఎం.అప్పన్న తన సమీప బంధువు అప్పలస్వామి కుమార్తె పెళ్లి ఫంక్షన్‌కి పిలువగా.. రాజ శేఖర్‌తో పాటు పలువురు వెళ్లారు. రాజశేఖర్ తదితరులు అప్పటికే మద్యం సే వించగా గొల్లబాబు ఆలస్యంగా వెళ్లి మద్యం అడగడంతో తాము అప్పటికే తాగే శామని, అయిపోయిందని చెప్పడంతో గొడవకు దిగారు. ఈ గొడవనే అవకాశం గా తీసుకుని శంకర్.. తన ఇంటివద్ద ఉంచిన కత్తులను తీసుకువచ్చి స్నేహితుల కు ఫోన్ చేశాడు. వారు ఫోన్ ఎత్తకపోగా లక్ష్మణ అనే వ్యక్తికి ఫోన్ చేసి రాజశేఖ ర్ ఎక్కడ ఉన్నాడని అడగడంతో ఎందుకు గొడవలంటూ అతడిని వారించాడు. ఈ నేపథ్యంలో రాజశేఖర్, లక్ష్మణ నడుచుకుంటూ గెడ్డకంచరాం వచ్చారు. గ్రామ కూడలి వద్ద రాజశేఖర్.. శంకర్ ఎదురుపడి వాదులాడుకున్నారు. ఈ నేపథ్యంలో రాజశేఖర్ కడుపులో పదునైన కత్తితో శంకర్ పొడిచాడు. దీంతో పేగులు బయట కు వచ్చాయి. వెంటనే లక్ష్మణ రాజశేఖర్‌ను బైక్‌పై జి.సిగడాం పీహెచ్‌సీకి తీసకు వెళ్లి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 25వ తేదీన మృతి చెందాడు. కాగా గొబ్బూరు గ్రామ సమీపంలో జి.సిగడాం ఎస్ఐ మధుసూదనరావు, రెవెన్యూ అధికారుల స మక్షంలో నిందితుడు శంకర్‌ను విచారించి అతని ఇంటిలో ఉన్న మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. రాజశేఖర్ భార్య పుక్కళ్ల హరిప్రియ ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు.

# వసుధ ఫార్మా డైరెక్టర్ అనుమానాస్పద మృతి

ఉక్కునగరం (విశాఖపట్నం)సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): వసుధ ఫార్మా కంపెనీ డైరెక్టర్ మంతెన వెంకట సూర్య నాగవరప్రసాద్ రాజు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఉక్కు నగరంలోని ప్రగతి మైదాన్ సమీపంలో ఆయన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. పక్కన పురుగుల డబ్బా ఉంది. వెంకట సూర్య నాగవరప్రసాద్ రాజు కూర్మన్నపాలెం పరిధి నక్షత్ర తోట ఏరియాలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సాయంత్రం ఇంటికి వచ్చినప్పటి నుంచి ఆయన ముభావంగా ఉన్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఎవ్వరితోనూ మాట్లాడలేదని తెలిపారు. ద్విచక్ర వాహనం తీసుకొని సాయంత్రం బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదని చెప్పారు. ఉదయం తమ బంధువు ఒకరు ఫోన్‌లో మృతి సమాచారం తెలియజేశారని తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

# నిమజ్జనం రోజు నిర్లక్ష్యం వద్దు..



హైదరాబాద్ సిటీసెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దు.. నిర్వాహకులు స్థానిక పోలీసులకు సహకరించాలి.. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు ఉల్లంఘించొద్దని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌సూచించారు. సోమవారం వెస్టుజోన్ పరిధిలోని బోరబండ, రహమత్‌నగర్, బంజారాహిల్స్, మధురానగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని గణేశ్ మండపాలను సీపీ సీవీ ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో వెస్టుజోన్ డీసీపీ ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సిబ్బందితో సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. %ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నిమజ్జనం రోజున పోలీస్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు, బందోబస్తుపై దిశా నిర్దేశం చేశారు. మహిళలు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా మఫ్టీలో షీ టీమ్స్‌ను రంగంలోకి దింపాలన్నారు. గణేశ్ విగ్రహాలను నిమజ్జనం కోసం త్వరగా తరలించేందుకు అవసరమైన కార్యాచరణ, ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సీపీ సూచించారు. ఈ సమావేశంలో వెస్టుజోన్ విజయ్‌కుమార్, ఎస్‌బీ డీసీపీ అపూర్వ రావు, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ ఇక్బాల్ సిద్దిఖీ, వెస్టు జోన్ అడిషనల్ డీసీపీ, ఏసీపీలు ఇన్‌స్పెక్టర్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రంలా ఖైరతాబాద్..
## భారీ గణేశ్ వద్ద తగ్గని రద్దీ



సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): విశ్వశాంతి మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులతో ఖైరతాబాద్‌ఓ పుణ్యక్షేత్రాన్ని తలపిస్తోంది. సోమవారం వర్కింగ్ డే అయినప్పటికీ రద్దీ ఏమాత్రం తగ్గలేదు. ఉదయం నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఎక్కడ చూసినా భక్తజనమే కనిపించింది. భారీగా వస్తున్న భక్తులను విడతలవారీగా శీఘ్ర దర్శనాలు చేయించి పంపేస్తున్నా, అంతలోనే మళ్లీ జనాలు క్యూలో నిండిపోతుండడంతో పోలీసులు అవస్థలు పడ్డారు. సొమ్ములు, పిల్లలు జాగ్రత్త అంటూ పదే పదే పోలీసులు భక్తులను అప్రమత్తం చేశారు. %కాగా దర్శనాల కోసం వచ్చిన పలువురు అస్వస్థతకు గురికావడంతో వలంటీర్లు, సెక్యూరిటీ సిబ్బంది అందుబాటులో ఉన్న వైద్య శిబిరానికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించి పంపారు. లక్షలాదిగా వస్తున్న భక్తుల కోసం పలు రాష్ట్రాలకు చెందిన చిరు వ్యాపారులు తమ ఉత్పత్తులను అమ్ముకుంటూ పొట్టబోసుకుంటున్నారు. ఖైరతాబాద్ గణేశ్( వద్ద 11 రోజుల్లో దాదాపు రూ.20 కోట్ల వ్యాపారాలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

# సూరత్ టు హైదరాబాద్..
# 1,300 కి.మీ. 16 గంటల ప్రయాణం

**- నగరానికి నవజాత శిశువు తరలింపు**
**- ఆరోగ్య సమస్యలతో నెలలు నిండని శిశువు జననం**
**- రెండు అంబులెన్స్‌లు, 31మంది వైద్య సిబ్బంది..**
**- దారి పొడవునా వైద్యం అందిస్తూ హైదరాబాద్‌కు..**
**- రెండు నెలల పాటు కిమ్స్ కడల్స్‌లో చికిత్స**
**- కోలుకున్న బాబు డిశ్చార్జీ**



హైదరాబాద్ సిటసెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): 1,300 కి.మీ దూరం.. రోడ్డు మార్గం ద్వారా 16 గంటల ప్రయాణం.. అయినా మొక్కవోని ధైర్యంతో నెలలు నిండని ఓ శిశువును అంబులెన్సులో హైదరాబాద్ కు తరలించి వైద్యులు అతని ప్రాణాలు కాపాడారు. రెండు అంబులెన్సులు, 31 మంది వైద్య సిబ్బంది క్షణ క్షణం ఓ యుగంలా గడుపుతూ గుజరాత్‌లోని సూరత్ నుంచి నగరానికి ఆ నవజాత శిశువును తరలించి క్రెడల్ ఆస్పత్రిలో చికిత్సనందించి ప్రాణం పోశారు.కిమ్స్ కడల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను క్లినికల్ డైరెక్టర్, చీఫ్ నియో నాటాలజిస్ట్ డాక్టర్ బాబు ఎస్. మదార్కర్ వెల్లడించారు. గుజరాత్‌కు చెందిన సుదీప్త రంజన్ స్వైన్, సంధ్య స్వైన్ దంపతులకు శిశువు జన్మించాడు. శిశువు 1.1 కిలోల బరువుతో ఏడో నెలలోనే జన్మించడంతో తీవ్రమైన సెప్సిస్, ఊపిరి అందకపోవడం, పలు అవయవాలు పనిచేయకపోవడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. %ఎయిర్ అంబులెన్సు ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తరలించారు. ఒక అంబులెన్స్‌లో శిశువును, మరో అంబులెన్సులో ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేసి, మార్గమధ్యలో వాటిని మార్చుకుంటూ శిశువుకు వైద్యం అందిస్తూ హైదరాబాద్‌కు తరలించారు. 15మంది వైద్యులు, నర్సులు, బయోమెడికల్ సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, 11 మంది బ్యాకెండ్ నిపుణులు, ఐదుగురు పరోక్ష సహాయ సిబ్బంది మొత్తం మూడు విభాగాలుగా ఏర్పడి శిశువును కాపాడడంలో కృషి చేసినట్లు వివరించారు.క్రెడల్ ఆస్పత్రికి వచ్చాక బాబుకు మల్టీఆర్గాన్ సమస్యలు వచ్చాయన్నారు. దాదాపు రెండు నెలల పాటు బాబుకు చికిత్స అందించగా ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడని, 1.9 కిలోల బరువుకు చేరుకున్నాడని, తల్లిపాలు తాగుతున్నాడని వైద్యులు వివరించారు. శిశువును డిశ్చార్జీ చేసినట్లు తెలిపారు. నెలలు నిండని, ఆరోగ్య సమస్యలున్న శిశువును ఇలా రోడ్డుమార్గంలో 1,300 కి.మీ. దూరం తరలించడం ఇప్పటివరకు లేదని, ఇది గిన్నిస్ రికార్డు అవుతుందని ఆయన వివరించారు.

# పడిగాపులు.. తోపులాటలు

**రంగారెడ్డి, భద్రాద్రి జిల్లాల్లో తోపులాట**
**పలువురు రైతులకు గాయాలు**
**వనపర్తిలో కౌలు రైతు ఆత్మహత్యాయత్నం**



సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పంపిణీ కేంద్రాలు, దుకాణాల ముందు రేయింబవళ్లు బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. అనేక ప్రాంతాల్లో గంటలకొద్దీ లైన్లలో నిల్చోలేక అనేక చోట్ల పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు, చెప్పులు, రాళ్లు వరసగా పెట్టి నిరీక్షిస్తున్నారు. చాలా చోట్ల తోపులాటలు, గలాటాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా దొరక్కపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. రోజుల తరబడి తిరుగుతున్నా ఒక్క బస్తా కూడా దొరకడం లేదంటూ సోమవారం నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై, మాడ్గులపల్లిలో అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై రైతులు బైఠాయించారు. పోలీసులు, వ్యవసాయ అధికారుల హామీతో అరగంట తర్వాత ఆందోళన విరమించారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలోని తొర్రూరు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం దాదాపు 3 గంటల పాటు అక్కడే బైఠాయించారు. ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపైనా 4 గంటల పాటు ఆందోళన చేపట్టడంతో కిలోమీటర్ల కొద్దీ వాహనాల నిల్చిపోయాయి. ఇదే జిల్లాలోని కేసముద్రంలో టోకెన్ల కోసం తోపులాట జరగ్గా .. పలువురు రైతులు గాయపడ్డారు. అలాగే, రంగారెడ్డి జిల్లా పెద్దేముల్‌లోని రైతు సేవా సంఘానికి 220 బస్తాలు రాగా.. రైతులు ఒక్కసారిగా ఎగబడడంతో తోపులాట జరిగి ఓ రైతు తీవ్రంగా గాయపడగా ఆస్పత్రికి తరలించారు. భారీ సంఖ్యలో రైతులు తరలిరావడంతో కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని సొసైటీ కార్యాలయం వద్ద యూరియా పంపిణీలో తోపులాట జరిగింది. ఇల్లెందు మండలం కొమరారంలో రైతులు రాస్తారోకో నిర్వహించగా.. న్యూడెమోక్రసీ నాయకులు మద్దతు ప్రకటించారు.

# ఆరోగ్యానికి తీపి కబురు



హైదరాబాద్/నిజామాబాద్,సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): భారత బయో టెక్నాలజీ, ఆహార ప్రాసెసింగ్ రంగానికి ఊతమిచ్చేలా రివిలేషన్స్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణలోని నిజామాబాద్ సమీపంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రక్టో ఒలిగో శాకరాయిడ్స్(ఎఫవోఎస్) తయారీ యూనిట్ ఏర్పాటవుతోంది. సంవత్సరానికి 20 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖలోని బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ఏసీ) ఆర్థిక సహాయం అందిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి విశేష సహకారం అందిస్తోంది. రివిలేషన్స్ బయోటెక్, బీఐఆర్ఏసీ ఇప్పటికే దీనికి సంబంధించిన ఒప్పందం కుదుర్చుకున్నాయి. నిజామాబాద్ మెగా ఫుడ్ పార్క్‌లో నిర్మాణంలో ఉన్న ఈ యూనిట్ ఆగస్టు 2027 నాటికి పూర్తికానుంది. దీని ద్వారా 200 మందికి పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు, 500 మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టు భారత ప్రభుత్వ 'మేక్ ఇన్‌ఇండియా'లో భాగంగా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం మాత్రమే కాకుండా, భారత్‌ను ప్రపంచ స్థాయి ఎఫ్‌వోఎస్ ఎగుమతిదారుగా నిలపడం లక్ష్యంగా పెట్టుకుంది."భారతదేశం ప్రస్తుతం మధుమేహ వ్యాధి విజృంభణతో ఇబ్బంది పడుతోంది. చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయమైన ఎఫ్‌వోఎసను ఉపయోగించడం వల్ల ఈ సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుంది. ఎఫ్‌వోఎస్ తయారీకి చక్కెర ఏకైక ప్రధాన ముడిపదార్థం. తెలంగాణలోని నిజామాబాద్ ఒక ప్రధాన చక్కెర ఉత్పత్తి కేంద్రం కావడంతో, ఇక్కడ ఎఫ్‌వోఎస్ ప్లాంట్ ఏర్పాటు కావడం ద్వారా రాష్ట్రంలోని చెరుకు సాగు దీర్ఘకాలిక స్థిరత్వానికి తోడ్పడుతుంది" అని రివిలేషన్స్ బయోటెక్ ప్రతినిధి పేర్కొన్నారు. ఎఫ్‌వోఎస్ ఒక సహజ ప్రీబయాటిక్. ఇది న్యూట్రాసూటికల్స్ ఫంక్షనల్ బేవరేజెస్ వంటి వాటిలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇది జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేస్తుందని శాస్త్రీయంగా రుజువైంది. రివిలేషన్స్ బయోటెక్ ఎన్నో సంవత్సరాల పాటు పరిశోధనలు చేసి వినూత్న పర్యావరణహితమైన తయారీ పద్ధతిని అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఎఫ్‌వోఎసను అత్యంత వేగంగా, పర్యావరణానికి అనుకూలంగా ఉత్పత్తి చేయడం సాధ్యమైంది. ఇప్పటికే సంస్థ స్వీట్ స్పాట్ అనే బ్రాండ్ పేరుతో చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా రిటైల్ వినియోగదారులకు ఎఫ్‌వోఎసను విడుదల చేసింది. ఈ ఉత్పత్తి ఆరోగ్యంపై దృష్టి పెట్టే వినియోగదారుల్లో మంచి ఆదరణ పొందింది. "ఈ యూనిట్ భారత బయోటెక్నాలజీ ప్రయాణంలో ఒక చారిత్రక మైలురాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎఫ్‌వోఎస్ ప్లాంట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడం ద్వారా దేశీయ ఉత్పత్తిని బలోపేతం చేయడమే కాకుండా, భారతదేశాన్ని ప్రపంచ న్యూట్రాస్యూటికల్ రంగంలో ప్రముఖ స్థానంలో నిలుపుతుంది."

# మునిసిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (సందేశం టైమ్స్): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని తమ ఎదుట ఉంచాలని అదనపు అడ్వకేట్ జనరల్‌కు స్పష్టం చేసింది. ఈ ఏడాది మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పదవీకాలం ముగిసినా.. ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాల్ చేస్తూ రాజేందర్ అనే రైతు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నరేశ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. మున్సిపాలిటీల్లో ఎన్నికైన సభ్యులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గడువు ముగిసిన స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ చేపట్టాల్సిన రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎసఈసీ).. ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని వాదించారు. ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ.. వార్డుల పునర్విభజన వంటి ముందస్తు ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, రిజర్వేషన్లను తెలియజేస్తే ఎన్నికల నిర్వహణకు కమిషన్ సిద్ధంగా ఉందన్నారు. శాంతిభద్రతలు, ఎన్నికల విధులు, ఇతర సిబ్బంది.. వంటి అంశాల్లో ప్రభుత్వం సిద్ధంగా ఉంటేనే ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుందని చెప్పారు.




# క్రీడావార్తలు




## కప్పు కొడితే రూ 39.55 కోట్లు




దుబాయ్: మహిళల వన్డే ప్రపంచ కప్ విజేత ప్రైజ్‌మనీని ఐసీసీ ఊహించని మొత్తానికి పెంచింది. చాంపియన్‌గా నిలిచే జట్టు ఏకంగా రూ. 39.55 కోట్లు అందుకోనుంది. గత మెగా టోర్నీలో విజేతకు రూ. 11.65 కోట్లు దక్కగా.. అంతకు మూడు రెట్లకు పైగా మొత్తం ఈసారి చాంపియన్‌కు దక్కనుంది. ఇక, రన్నర్‌పగా నిలిచే జట్టుకు రూ. 19.77 కోట్లు (గతసారి రూ. 5.30 కోట్లు) లభించనున్నాయి. భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న వన్డే వరల్డ్ కప్ ఈనెల 30న ప్రారంభం కానుంది. ఎనిమిది జట్లు మెగా టోర్నమెంట్ బరిలో దిగుతున్నాయి. చాంపియన్‌షిప్ ప్రైజ్‌మనీ దాదాపు రూ. 122.5 కోట్లు కావడం విశేషం. కిందటి టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ రూ. 31 కోట్ల కంటే ఇది 297 శాతం అధికం. ఇంకా.. 2023 పురుషుల వన్డే ప్రపంచ కప్ మొత్తం ప్రైజ్‌మనీ రూ. 88.26 కోట్లకన్నా.. మహిళల మెగా టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ ఎంతో ఎక్కువ. అలాగే పురుషుల టోర్నీ విజేత జట్టుకు దక్కింది రూ. 35.31 కోట్లే.

## 2026 ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను ఢిల్లీ ఆతిథ్యం




పారిస్: వచ్చే ఏడాది ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిపనకు భారత్ ఆతిథ్యమివ్వనుంది. 2026 ఆగస్టులో జరిగే ఈ మెగా టోర్నీకి వేదికగా ఢిల్లీని ఖరారు చేసినట్టు ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) ప్రకటించింది. ఆదివారం ఇక్కడ ముగిసిన ప్రపంచ చాంపియన్‌షిప వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా బీడబ్ల్యూఎఫ్ చీఫ్ ఖున్‌యింగ్ పటామ.. భారత్‌కు ఆతిథ్యం దక్కిన విషయాన్ని వెల్లడించారు. ఈ మెగా ఈవెంట్ భారత్‌లో జరగనుండడం ఇది రెండోసారి. తొలిసారిగా 2009లో హైదరాబాద్‌లో టోర్నీ జరిగింది.

## మరోసారి క్షమాపణ కోరుతున్నా



న్యూఢిల్లీ: చెంపదెబ్బ వివాదాన్ని మళ్లీ తెరపైకి తేవడం ఎందుకంటూ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశ్నించాడు. ఐపీఎల్ తొలి సీజన్‌లో శ్రీశాంత్ చెంపపై భజ్జీ కొట్టిన వీడియోను ఇటీవల లీగ్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ విడుదల చేసిన విషయం తెలిసిందే. 'అందరూ మర్చిపోయిన ఆ విషయాన్ని గుర్తుకుతెస్తున్నారు. దీని వెనుక వారికేదైనా స్వార్థపూరిత ఉద్దేశం ఉండొచ్చు. అప్పటి నా ప్రవర్తనపై ఎన్నోసార్లు క్షమాపణ చెప్పా. ఇప్పటికీ బాధగానే ఉంది. వినాయకుడి సాక్షిగా మరోసారి క్షమించమని కోరుతున్నా' అని భజ్జీ తెలిపాడు.

## రోహిత్-కోహ్లీకి సరైన వీడ్కోలు దక్కలేదు.. బాధనిపించింది



భారత క్రికెట్ దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు టీ20, టెస్ట్ ఫార్మాట్ విషయంలో సరైన వీడ్కోలు దక్కకపోవడం తనను బాధించిందని భారత జట్టు లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ ( అన్నారు. ఈ ఇద్దరూ టీమిండియాకు ఎంతో గొప్పగా ఆడారు కనుక, అభిమానుల ముందే మైదానంలో వీరికి వీడ్కోలు పలికి ఉంటే బాగుండేదని బిష్ణోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ న్యూజిలాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్ విరాట్, రోహిత్ శర్మలకు చివరి అంతర్జాతీయ మ్యాచ్ అయ్యింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు విజయాన్ని సాధించగా, వీరిద్దరూ కీలక పాత్ర పోషించారు. కానీ ఆ టోర్నీ తర్వాత వారు అకస్మాత్తుగా టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా భారత క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఇలాంటి దిగ్గజాలకు మైదానంలో అభిమానుల సమక్షంలోనే వీడ్కోలు చెబితే బాగుంటుందని ఓ ఇంటర్వ్యూలో తన భావోద్వేగాన్ని వ్యక్తం చేశాడు బిష్ణోయ్. వారిద్దరూ భారత క్రికెట్‌కి చేసిన సేవకు సరిగ్గా సరిపడే ఫేయిర్‌వెల్ ఇవ్వాల్సిందని భావించారు. వీరిద్దరి రిటైర్మెంట్ తీరును షాకింగ్ అని అభివర్ణించిన బిష్ణోయ్, వారు లేకపోవడం భారత జట్టులో ఖాళీగా ఉన్న రెండు పెద్ద స్థానాల్లా అనిపిస్తోందన్నాడు. ఈ క్రమంలో వారి స్థానాలు భర్తీ చేయడం అంత ఈజీ కాదని వెల్లడించాడు.

వన్డేల్లో వీడ్కోలు ఆశ

రోహిత్, కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో తిరిగి ఆడేందుకు ఆసక్తిగా ఉన్నారని, అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొనబోతున్నారని తెలిపాడు. 2027 వన్డే ప్రపంచకప్ దృష్టిలో ఉంచుకుని, ఈ దిగ్గజాలు మళ్లీ జట్టులో ఆడే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## రిబకినాకు షాక్

## క్వార్టర్స్‌కు సబలెంక, స్వియటెక్, అల్కారజ



న్యూయార్క్: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో మరో సీడెడ్ క్రీడాకారిణి ఇంటిబాట పట్టింది. వింబుల్డన్ మాజీ చాంపియన్, 9వ సీడ్ ఎలెనా రిబకినాకు నాలుగో రౌండ్లో చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి మార్కెటా వొండ్రుసోవా షాకిచ్చింది. వొండ్రుసోవా 4-6, 7-5తో రిబకినా (కజకిస్థాన్)ను కంగుతినిపించి యూఎస్ ఓపెన్‌లో రెండోసారి క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇక, టాప్ సీడ్ సబలెంక (బెలారస్) 6-1, 6-4తో క్రిస్టియానా బుక్సా (స్పెయిన్)ను, రెండో సీడ్ స్వియటెక్ 6-3, 6-1తో ఎకటరీనా (రష్యా)ను ఓడించి క్వార్టర్స్ చేరారు. బార్బరా క్రెజికోవా (చెక్) 1-6, 7-6(13), 6-3తో టేలర్ టౌన్‌సెండ్‌పై అద్భుత విజయం సాధించింది. నొవాక్ 64వసారి: పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ కార్లోస్ అల్కారజ్, సెర్బియా యోధుడు నొవాక్ జొకోవిచ్, టేలర్ ఫ్రిట్జ్ ముందంజ వేశారు. ఏడో సీడ్ జొకోవిచ్ 6-3, 6-3, 6-2తో జాన్ లెన్నార్డ్ స్ట్రఫ్ (జర్మనీ)పై వరుస గేముల్లో నెగ్గి రికార్డుస్థాయిలో 64వసారి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌కు చేరుకొన్నాడు. అల్కారజ్ 7-6(3), 6-3, 6-4తో ఫ్రెంచ్ ప్లేయర్ ఆర్థర్ రెండర్‌కెచ్‌పై సునాయాసంగా నెగ్గాడు. ఈ క్రమంలో ఓపెన్ ఎరాలో 13సార్లు గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్ చేరిన పిన్నవయస్కుడిగా 22 ఏళ్ల అల్కారజ్ రికార్డులకెక్కాడు. అమెరికా ప్లేయర్ టేలర్ ఫ్రిట్జ్ 6-4, 6-3, 6-3తో 21వ సీడ్ థామస్ మచాక్ (చెక్)పై, అలెక్స్ డి మినార్ 6-3, 6-2, 6-2తో లియాండ్ర రైడీపై గెలిచారు. 15వ సీడ్ రుబ్లేవ్ 5-7, 3-6, 4-6తో ఫెలిక్స్ అగర్ అల్‌అస్సిమీ చేతిలో ఓడాడు. డబుల్స్ రెండో రౌండ్‌లో ఇండో-ఆసీస్ జోడీ యుకీ భాంబ్రి-మైకేల్ వీనస్ 6-1, 7-5తో ఎస్కోబార్-మిగ్వెల్ వరేలాను ఓడించింది. జూనియర్స్ సింగిల్స్‌లో భారత ప్లేయర్ మాయా రాజేశ్వరన్ రేవతి రెండో రౌండ్‌కు చేరుకొంది. బాలికల విభాగం మొదటి రౌండ్‌లో మాయ 7-6(5), 6-3తో జాంగ్ క్వియాన్ (చైనా)పై గెలిచింది. కోయంబత్తూరుకు చెందిన మాయ స్పెయిన్‌లోని రఫెల్ నడాల్ అకాడమీలో శిక్షణ తీసుకొంటోంది. బాలుర విభాగం తొలి రౌండ్‌లో హితేష్ 2-6, 4-6తో జెర్రీడ్ గెయిన్స్ (అమెరికా) చేతిలో, క్రిష్ త్యాగి 3-6, 1-6తో లుడ్విగ్ హెడే (స్పెయిన్) చేతిలో ఓడారు.

## గ్రూప్ టాపర్ భారత్



### 15-0తో కజకిస్థాన్‌పై ఘన విజయం

### సూపర్-4కు చైనా, మలేసియా, కొరియా

### ఆసియా కప్ హాకీ

రాజ్‌గిర్ (బిహార్): ఆసియా కప్ హాకీలో గ్రూప్ దశను భారత్ ఘనంగా ముగించింది. ఈపాటికే సూపర్-4 బెర్త్‌ను ఖరారు చేసుకొన్న భారత్.. పూల్-ఎలో సోమవారం ఏకపక్షంగా సాగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 15-0తో కజకిస్థాన్‌ను చిత్తు చేసింది. అభిషేక్ 4 గోల్స్‌తో అదరగొట్టగా, సుఖ్‌జీత్, జుగ్‌రాజ్ చెరో 3 గోల్స్ నమోదు చేశారు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన భారత్ 9 పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచింది. ఇదే గ్రూప్‌లో చైనా, జపాన్ మధ్య మ్యాచ్ 2-2తో డ్రా అయింది. ఇరుజట్లూ చెరో 4 పాయింట్లతో సమంగా నిలిచినా.. మెరుగైన గోల్స్ తేడాతో చైనా రెండో స్థానంతో సూపర్-4కు చేరింది. పూల్-బి నుంచి మలేసియా, కొరియా సూపర్-4లో ప్రవేశించాయి. సోమవారం జరిగిన తమ ఆఖరి మ్యాచ్‌లో మలేసియా 15-0తో చైనీస్ తైపీపై, కొరియా 5-1తో బంగ్లాదేశ్‌పై గెలిచాయి. 9 పాయింట్లతో మలేసియా గ్రూప్-బి టాపర్‌గా నిలవగా.. రెండు మ్యాచ్‌లు గెలిచిన కొరియా 6 పాయింట్లతో రెండో స్థానం దక్కించుకొంది. బుధవారం నుంచి రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరిగే సూపర్-4 తొలి మ్యాచ్‌లో కొరియాతో భారత్ తలపడనుంది.

## దుబాయ్ లీగ్‌లో అశ్విన్



న్యూఢిల్లీ: తాజాగా ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా మాజీ స్పిన్నర్ అశ్విన్ అంతర్జాతీయ లీగ్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. యూఏఈ నిర్వహించే ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్‌టీ20) వేలంలో తనపేరును నమోదు చేసుకొనేందుకు నిర్వాహకులతో చర్చలు జరుపుతున్నట్టు అశ్విన్ తెలిపాడు. ఆటగాళ్ల రిజిస్ట్రేషన్‌కు ఈ నెల 10 డెడ్‌లైన్. ఇంతకుముందు ఈ లీగ్‌లో డ్రాఫ్టింగ్ విధానం ద్వారా ఆటగాళ్లను ఎంపిక చేసుకోగా.. ఈ ఏడాది వేలం ప్రక్రియను ప్రవేశపెట్టారు. ఈనెల 30న దుబాయ్‌లో వేలం జరగనుంది. లీగ్‌ను డిసెంబరు 2 నుంచి జనవరి 4 వరకు షెడ్యూల్ చేశారు.



# బిజినెస్



## కిందిస్థాయి ఉద్యోగితో ఎఫైర్.. నెస్లే సీఈఓ తొలగింపు

ఇంటర్నెట్ డెస్క్: ఆఫీసులో రొమాంటిక్ వ్యవహారం నడిపిన మరో సీఈఓ కొంప మునిగింది. తన కింది ఉద్యోగితో సీక్రెట్ రిలేషన్‌షిప్ పెట్టుకున్నందుకు నెస్లే సీఈఓ లారెంట్ ఫ్రెక్సీని సంస్థ విధుల నుంచి తొలగించింది. ఈ వ్యవహారంపై అంతర్గత దర్యాప్తు తరువాత సీఈఓను సాగనంపింది.సంస్థ నియమావళి ఉల్లంఘించినందుకు ఫ్రెక్సీని తొలగించినట్టు నెస్లే సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ విషయంలో జరిపిన అంతర్గత దర్యాప్తులో ఫ్రెక్సీ సంబంధం గురించి తెలిసినట్టు పేర్కొంది. ఈ దర్యాప్తును సంస్థ చైర్మన్ పాల్ బల్కీ స్వయంగా పర్యవేక్షించారని తెలిపింది. సీఈఓను తొలగించకతప్పలేదని చైర్మన్ పాల్ బల్కీ పేర్కొన్నారు. నెస్లే పాలన వ్యవస్థ మాత్రం యథాతథంగా కొనసాగుతోందని చెప్పారు. నైతిక విలువలు, పరిపాలనా విధానమే సంస్థకు బలమైన పునాదులని వ్యాఖ్యానించారు.కాగా, ఫ్రెక్సీ స్థానాన్ని నెస్లే సీనియర్ ఉద్యోగి ఫిలిప్ నవ్రాటిల్ భర్తీ చేయనున్నారు. 2001లో నవ్రాటిల్ ఇంటర్నల్ ఆడిటర్‌గా సంస్థలో చేరారు. సెంట్రల్ అమెరికా కార్యకలాపాలకు సంబంధించి పలు బాధ్యతలు నిర్వర్తించారు. 2020లో సంస్థకు చెందిన కాఫీ స్ట్రాటజిక్ బిజినెస్ యూనిట్‌కు బదిలీ అయ్యారు. 2024లో నెస్లే నెస్‌ప్రెస్సో విభాగం బాధ్యతలు చేపట్టారు.స్విట్జర్లాండ్‌కు చెందిన ఆహార ఉత్పత్తుల సంస్థ నెస్లే కొంత కాలంగా వ్యాపారంలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సుంకాలు, పెరుగుతున్న ముడిసరుకు ధరలు సంస్థకు ఇబ్బందికరంగా మారాయి. కాఫీ, కొకోవా గింజలు వంటి ముడిసరుకుల ధరల పెరిగినప్పటికీ తుది ఉత్పత్తులు ధరలు కూడా పెరగడంతో సంస్థపై కొంత భారం తగ్గిందని నెస్లే జులైలో పేర్కొంది.ఇటీవల ఆస్ట్రానమర్ సంస్థ సీఈఓ యాండీ బ్రయన్ కూడా దాదాపు ఇదే రీతిలో ఉద్యోగం పోగొట్టుకున్న విషయం తెలిసిందే. హెచ్ ఆర్ విభాగం అధిపతితో ఆయనకున్న వివాహేతర సంబందం ఓ మ్యూజిక్ కాన్సర్ట్‌లో బయటపడింది. హెచ్‌ఆర్ అధిపతిని కౌగిలించుకున్న సమయంలో ఆయన స్టేడియంలోని కెమెరా కంటికి చిక్కారు. దీంతో, వెంటనే తల పక్కకు తిప్పుకున్నారు. ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో చివరకు షాక్ తప్పలేదు.

## జీఎస్టీ వసూళ్లు రూ 1.86 లక్షల కోట్లు




న్యూఢిల్లీ: ఈ ఏడాది ఆగస్టులో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) స్థూల వసూళ్ల వార్షిక ప్రాతిపదికన 6.5 శాతం వృద్ధితో రూ.1.86 లక్షల కోట్లు దాటాయి. దేశీయంగా వ్యాపార లావాదేవీలు పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. పండగ సీజన్ కూడా ప్రారంభమవడంతో మున్ముందు నెలల్లో జీఎసటీ వసూళ్లు మరింత పెరిగే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ జూలైలో నమోదైన రూ.1.96 లక్షల కోట్ల ఆదాయంతో పోలిస్తే మాత్రం గత నెలలో వసూళ్లు కాస్త తగ్గాయి. మరిన్ని విషయాలు..ఆగస్టులో దేశీయ ఆర్థిక లావాదేవీల నుంచి వసూలైన స్థూల పన్ను ఆదాయం వార్షిక ప్రాతిపదికన 9.6 శాతం పెరిగి రూ.1.37 లక్షల కోట్లుగా నమోదైంది. దిగుమతుల నుంచి పన్ను వసూళ్లు మాత్రం 1.2 శాతం తగ్గి రూ.49,354 కోట్లకు పరిమితం అయ్యాయి.ఆగస్టులో జీఎసటీ రిఫండ్లు వార్షిక ప్రాతిపదికన 20 శాతం తగ్గి రూ.19,359 కోట్లుగా నమోదయ్యాయి. అందులో ఎగుమతులకు సంబంధించిన రిఫండ్లు రూ.8,346 కోట్లకు తగ్గడం సుంకాల ప్రభావానికి స్పష్టమైన సంకేతమని ఈవై ట్యాక్స్ పార్ట్‌నర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు.రిఫండ్ల అనంతరం జీఎసటీ నికర ఆదాయం రూ.1.67 లక్షల కోట్లుగా ఉంది. 2024 ఆగస్టులో నమోదైన నికర ఆదాయంతో పోలిస్తే 10.7 శాతం అధికం ఇది.పండగ సీజన్‌లో డిమాండ్ వృద్ధి నవంబరు వరకు కొనసాగనుందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ ఎంఎస్ మణి అన్నారు. అయితే, ప్రతిపాదిత జీఎసటీ రేట్ల తగ్గింపుతో మాత్రం వసూళ్లు కాస్త తగ్గుముఖం పట్టవచ్చన్నారు.ఆగస్టు నెలలో ఆంధ్రప్రదేశ్‌లో జీఎసటీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 21 శాతం పెరిగి రూ.3,989 కోట్లకు చేరగా.. తెలంగాణలో వసూళ్లు 12 శాతం వృద్ధితో రూ.5,103 కోట్లకు పెరిగాయి.

## మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఏ17 5జీ స్మార్ట్‌ఫోన్




సామ్‌సంగ్ ఇండియా మార్కెట్లోకి గెలాక్సీ ఏ17 5జీ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకువచ్చింది. సోమవారం నాడిక్కడ కంపెనీ ఎంఎక్స్ బిజినెస్, వైస్ ప్రెసిడెంట్ ఆదిత్య బబ్బర్ ఈ ఫోన్‌ను మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండగల సీజన్‌ను పురస్కరించుకుని గెలాక్సీ ఏ సీరిస్ విభాగంలో ఏ17ను అత్యుత్తమ ఏఐ ఫీచర్లు, సెక్యూరిటీ ఫీచర్లు, అందుబాటు ధరల్లో తీసుకువచ్చినట్లు చెప్పారు. 50 ఎంపీ ప్రధాన కెమెరా, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్, 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ అమోలిడ్ డిస్‌ప్లే, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ స్మార్ట్‌ఫోన్ ప్రత్యేకతలని ఆయన తెలిపారు. 6జీబీ ప్లస్ 128 జీబీ మెమరీ, 8జీబీ ప్లస్ 128 జీబీ మెమరీ, 8జీబీ ప్లస్ 256 జీబీ మెమరీతో అందుబాటులో ఉండనున్న గెలాక్సీ ఏ17 5జీ స్మార్ట్‌ఫోన్ ధరలు వరుసగా రూ.18,999, రూ.20,499, రూ.23,499గా ఉన్నాయి. 2019లో గెలాక్సీ ఏ సిరీస్ ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకురాగా ఈ ఏడాది జూన్ నాటికి మొత్తం 9.6 కోట్ల ఫోన్లను విక్రయించినట్లు బబ్బర్ తెలిపారు. డిసెంబరు నాటికి వీటి విక్రయాలు 10 కోట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నట్లు బబ్బర్ వెల్లడించారు.

## పసిడి సరికొత్త రికార్డు



బంగారం వరుసగా ఆరో రోజు ఎగబాకి సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరింది. సోమవారం ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర మరో రూ.1,000 పెరిగి రూ.1,05,670కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం రేటు కూడా రూ.800 పెరుగుదలతో కొత్త ఆల్‌టైమ్ రికార్డు స్థాయి రూ.1,04,800కు ఎగబాకింది. కిలో వెండి సైతం రూ.1,000 పెరిగి కొత్త గరిష్ఠ స్థాయి రూ.1.26 లక్షలకు చేరింది.

## విస్తరణ బాటలో బొండాడ ఇంజనీరింగ్



**రెండేళ్లలో డేటా సెంటర్ల వ్యాపారంలోకి..**
**2030 నాటికి 100 కోట్ల డాలర్ల టర్నోవర్ లక్ష్యం**
**సంస్థ సీఎండీ బొండాడ రాఘవేంద్ర రావు**

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న బొండాడ ఇంజనీరింగ్ డేటా సెంటర్ల వ్యాపారంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. వచ్చే రెండేళ్ల కాలంలో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టాలని చూస్తున్నట్లు సంస్థ సీఎండీ బొండాడ రాఘవేంద్ర రావు వెల్లడించారు. హైదరాబాద్ సహా అనుకూలమైన వనరులు ఉన్న నగరాల్లో ఈ సెంటర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా సంస్థ ఈ మధ్యనే రక్షణ రంగ ఉత్పత్తుల విభాగంలోకి అడుగుపెట్టిందని, ఇందుకోసం ప్రత్యేకంగా అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. మిస్సైల్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి సేవలను ఈ విభాగం ద్వారా అందించనున్నట్లు రావు చెప్పారు. ఇందుకోసం రక్షణ రంగంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో చర్చలు సాగిస్తున్నట్లు రావు తెలిపారు. రెన్యువబుల్ ఎనర్జీ, టెలికాం రంగాల్లో కంపెనీ కీలకంగా ఉందన్నారు.ఈ ఏడాది మరో రూ.2,700 కోట్ల ఆర్డర్లు: ప్రస్తుతం బొండాడ ఇంజనీరింగ్ ఆర్డర్ బుక్ రూ.5,400 కోట్లుగా ఉందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి కొత్తగా రూ.2,700 కోట్ల ఆర్డర్లు దక్కించుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు రాఘవేంద్ర రావు వెల్లడించారు. కాగా గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆదాయం రూ.1,571 కోట్లుగా ఉండగా నికర లాభం రూ.120 కోట్లుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఆదాయంలో 80 శాతం, లాభంలో 60–70 శాతం వృద్ధిని నమోదు చేయవచ్చని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కలిసిరానున్న విస్తరణ



మహారాష్ట్రలోని థానే, బెంగళూరుల్లో ఏర్పాటు చేసిన కొత్త హాస్పిటల్స్‌తో కిమ్స్ హాస్పిటల్ ఆదాయం మరింత పెరగనుంది. ప్రస్తుతం ఒక్కో పడక (బెడ్)పై రూ.45,000గా ఉన్న సగటు ఆదాయం (ఏఆర్‌పీఓబీ) త్వరలోనే రూ.55,000కు చేరే అవకాశం ఉందని కిమ్స్ హాస్పిటల్స్ సీఎఫ్ఓ సచిన్ అశోక్ సాల్వీ ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. థానేలో ఈ ఏడాది మే నెలలో ప్రారంభించిన కిమ్స్ హాస్పిటల్ ద్వారా ఒక్కో బెడ్‌పై సగటున రూ.55,000 నుంచి రూ.60,000 వరకు ఆదాయం లభిస్తోంది. గత నెల బెంగళూరులో ప్రారంభమైన హాస్పిటల్ నుంచి ఒక్కో పడకపై సగటున రూ.75,000 వరకు ఆదాయం లభిస్తోందని సాల్వీ తెలిపారు. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఒక్కో బెడ్‌పై కంపెనీకి వచ్చే సగటు ఆదాయం ప్రస్తుత రూ.45,000 నుంచి రూ.55,000కు చేరుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన ఈ రెండు హాస్పిటల్స్ ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ స్థూల లాభం రూ.60 కోట్ల నుంచి రూ.75 కోట్ల మేర పెరిగే అవకాశం ఉందని సాల్వీ చెప్పారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006